ఎర్నేని వర్సెస్ నందిని

- భద్రాద్రి ఆలయ కమిటీ చైర్మెన్ పదవికి పోటా పోటీ
- రామారావు పేరు దాదాపు ఖరారు..!
- చివరి నిమిషంలో డిప్యూటీ సీఎం సతీమణి ఆసక్తి
- రాష్ట్రవ్యాప్తంగా ఆలయ కమిటీ పదవుల భర్తీకి సన్నాహాలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

దేవాదాయ శాఖలోని ఆలయాలకు పాలకవర్గాలను నియమించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీనిలో భాగంగా పలు ఆలయ కమిటీల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 546 కమిటీలు ఉండగా దేవాదాయ శాఖ కమిషనర్ పరిధిలోని 340 ఆలయ కమిటీలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 76 ఆలయ కమిటీలు ఉండగా దీనిలో 16 కమిటీలకు గత నెల నోటిఫికేషన్ వెలువడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆలయాలు నాలుగు యాజమాన్యాల పరిధిలో కొనసాగుతున్నాయి. భద్రాద్రి జిల్లాలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి, పాల్వంచలోని పెద్దమ్మ గుడి (శ్రీ కనకదుర్గ), ఖమ్మం జిల్లాలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయి. ఈ ఆలయాలకు చైర్మెన్‌తో పాటు 14 మంది చొప్పున పాలక వర్గ సభ్యులను నియమించాల్సి ఉంది. వీటిలో భద్రాచలం ఆలయ చైర్మెన్ పదవికి కీలక నేతలు పోటీ పడుతున్నారు.

మూడు ప్రధాన ఆలయాలకు తీవ్ర పోటీ

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు ప్రధాన ఆలయాల చైర్మెన్ పదవులతో పాటు పాలకవర్గంలో చోటు కోసం పలువురు తహతహలాడుతు న్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి, పాల్వంచలోని పెద్దమ్మ గుడి (శ్రీ కనకదుర్గ), ఖమ్మం జిల్లాలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర్వస్వామి ప్రధాన ఆలయాల పాలకవర్గం చైర్మెన్ లేదంటే కనీసం డైరెక్టర్ స్థానం దక్కించుకునేందుకు ఆశావహులు ఎదురుచూస్తున్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ పరిధిలో ఖమ్మం జిల్లాలో 36, భద్రాద్రి జిల్లాలో 15 దేవాలయాలు కొనసాగుతున్నాయి. ఈ 51 ఆలయాల పాలకవర్గ పదవులు ఖాళీగా ఉన్నాయి. అలాగే, ధార్మిక పరిషత్ పరిధిలో ఖమ్మం జిల్లాలో 12 ఆలయాలు, భద్రాద్రి జిల్లాలో మూడు ఆలయాల నిర్వహణ కొనసాగుతోంది. ఇక వరంగల్ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ పరిధిలో ఖమ్మం జిల్లాలో ఐదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో రెండు దేవాలయాలు ఉన్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 340 కమిటీలకు నోటిఫికేషన్!

ప్రభుత్వ పరిధిలో 56 కమిటీలు, ధార్మిక పరిషత్ (రెనోవేషన్ కమిటీ) పరిధిలో 118, కమిషనర్ పరిధిలో 372 కమిటీలు ఉండగా.. గవర్నమెంట్ పరిధిలోని 27 కమిటీలు, ధార్మిక పరిషత్ పరిధిలో 41, కమిషనర్ పరిధిలో 340 ఆలయ కమిటీలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. కోర్టు స్టేలో ఉన్న 10 కమిటీలకు మినహాయింపు ఇచ్చింది. 81 కమిటీలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. అందులో గవర్నమెంట్ పరిధిలో 22 ఉండగా, ధార్మిక పరిషత్ పరిధిలో 59 ఉన్నాయి. కాగా, ఇప్పటికే 408 కమిటీలకు నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఇవ్వడంతో సగానికి పైగా కమిటీలను నియమించినట్టు అవుతోంది.

ఎర్నేనికి ఖాయమనుకుంటున్న దశలో..

కమ్మ మహాజన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడు ఎర్నేని రామారావుకు భద్రాచలం దేవాలయ కమిటీ చైర్మెన్ పదవి దాదాపు ఖాయం అనుకుంటున్న దశలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ఆ పదవిపై ఆసక్తి చూపుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. చిన్న జీయర్‌స్వామి ఆశీస్సులు రామారావుకు మెండుగా ఉండటం కలిసి వచ్చే అంశం. ఆయన గతంలో పలు ధార్మిక సంస్థలకు ప్రాతినిధ్యం వహించారు. జీయర్ స్వామి ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో రామారావుకు పదవి ఖాయం అనుకుంటున్న దశలో నందిని పోటీకి వచ్చారని సమాచారం. రామారావును డైరెక్టర్‌గా నియమించి తనకు చైర్మెన్ పదవి ఇవ్వాల్సిందిగా ఆమె కోరుతున్నట్టు తెలుస్తోంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆమె ఖమ్మం ఎంపీ టికెట్ ఆశించి భంగపడిన దృష్ట్యా కాంగ్రెస్ పెద్దల ఆశీస్సులు నందినికి ఉండవచ్చనే టాక్ నడుస్తోంది. ఎర్నేనికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో హిందూ మత ప్రచారకులు, ధార్మిక సంస్థల పెద్దలతో సత్సంబంధాలు ఉండటం కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- నేటినుంచి దశలవారీ నిరసన కార్యక్రమాలు : పీఎంటీఏటీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఎంటీఏటీఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సమస్యల పరిష్కారం కోసం గురువారం నుంచి దశలవారీ నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. గురువారం నుంచి ఈనెల 17 వరకు నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో ఫ్లకార్డులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. 18న మండలస్థాయి అధికారులకు వినతిపత్రాలను అందించాలని సూచించారు. 19,20 తేదీల్లో భోజన విరామ సమయంలో ఫ్లకార్డులతో నిరసన చేపట్టాలని తెలిపారు. డీఈవో, డీఐఈవోలకు వినతిపత్రాలను సమర్పించాలని పేర్కొన్నారు. ఈనెల 21 నుంచి 23 వరకు స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులకు వినతిపత్రాలను అందించాలని సూచించారు. 28న ఉమ్మడి జిల్లా కేంద్రం కలెక్టరేట్ వద్ద దీక్ష చేపట్టాలనీ, కలెక్టర్లకు వినతిపత్రాలను అందించాలని కోరారు. వచ్చేనెల నాలుగో తేదీన హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకే నోటిఫికేషన్ కింద ఎంపికైన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీస్ కల్పించాలని కోరారు. హెల్త్‌కార్డులు ఇవ్వాలనీ, మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని తెలిపారు. పదోన్నతులు చేపట్టాలని పేర్కొన్నారు.

నాలెడ్జ్ హబ్ సెంటర్లతో అద్భుత విజయాలు

- శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ సుష్మ వెల్లడి

నవ తెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తమ నాలెడ్జ్ హబ్ సెంటర్‌లతో అద్భుత విజయాలను సాధిస్తున్నామని శ్రీచైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. చైతన్య నాలెడ్జ్ హబ్‌ల్లో విద్యార్థుల ఆకాంక్షాలను విజయాలుగా మార్చడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. బోర్డు, పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించడానికి ఉత్తమ విద్యాపరమైన పునాదిని అందించడమే తమ లక్ష్యమని సుష్మ ఓ ప్రకటనలో తెలిపారు. 40 ఏండ్లుగా తమ విద్యార్థులు ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఇంజనీర్లు, డాక్టర్లుగా జాతికి అందించిన ఘనచరిత్ర కలిగి ఉన్నామన్నారు. నాలెడ్జ్ హబ్ ఐఐటీ, జేఈఈ, నీట్, ఒలింపియాడ్స్, ఇతర జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంపై దృష్టి పెడుతుందన్నారు. విద్యార్థుల విలువైన సమయాన్ని వృథా కాకుండా పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తుందన్నారు.

రాజ్యాంగ ప్రతిమ ధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

మారింది. స్థానికుల సమాచారం పర్భనిలోని రైల్వేస్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు గాజు పెట్టలో ఉన్న రాజ్యాంగ ప్రతిమను మంగళవారం సాయంత్రం కొంత మంది ధ్వంసం చేశారు. ఈ విషయం తెలిసివెంటనే వందలాది మంది అక్కడకు చేరుకున్నారు. ఆందోళనకు దిగారు. రైల్ రోకోతో రైల్వే స్టేషన్లల్లో రైళ్లను నిలిపివేశారు. బుధవారం కూడా ఆందోళనలు కొనసాగాయి. పర్భని జిల్లా బంద్‌కు నిర్వహించారు. రాజ్యాంగం ప్రతిమను ధ్వంసం చేయడం సిగ్గు చేటని, దోషులను తక్షణమే అరెస్టు చేయాలని వంచిత్ బహుజన్ ఆఘాడి (వీబీఏ) అధ్యక్షులు ప్రకాశ్ అంబేద్కర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించను

(మొదటిపేజీ తరువాయి)

తెలిసింది. ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని, రోడ్డుకెక్కొద్దని మనోజ్‌కు సీపీ సూచించినట్టు సమాచారం. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించినట్టు తెలిసింది. కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు మంచు మనోజ్ సంవత్సరంపాటు ఎలాంటి ప్రతికూల చర్యలకు దిగకుండా ప్రజాశాంతికి భంగం కలిగించకుండా ఉంటానని రూ.లక్ష విలువగల బాండ్‌ను సీపీకి సమర్పించారు. ఇదిలా ఉండగా మంచు విష్ణు రాత్రి సీపీ ఎదుట హాజరై జరిగిన ఘటనను వివరించారు. విష్ణును కూడా పోలీసులు వ్యక్తిగత బాండ్ ఇవ్వాలని అడిగినట్టు తెలిసింది. సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని సీపీ సూచించినట్టు సమాచారం.

మా నాన్న దేవుడు : మంచు మనోజ్

మంచు మోహన్ బాబు మీడియాపై చేసిన దాడి నేపథ్యంలో జల్‌పల్లిలోని మంచు టౌన్ వద్ద బుధవారం జర్నలిస్ట్ సంఘాలు ధర్నాకు దిగాయి. ఈ ధర్నాకు మంచు మనోజ్ మద్దతు తెలిపి తన తండ్రి తరపున క్షమాపణ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా నాన్న దేవుడని, ఇప్పుడున్న నాన్న నాన్నకాదని, ఆయనను ఎవరో మార్చేశారని కన్నీటి పర్వంతమయ్యారు. తాను ప్రేమించి పెండ్లి చేసుకున్నానని, అందులో తప్పేముందని అన్నారు. తన భార్య, కుటుంబాన్ని అవమానపరిచారని, ఆస్తి కోసం తాను ఎప్పుడూ ఆశ పడలేదని, సొంత వ్యాపారం చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నానని అన్నారు. తన మీద ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తమ కుటుంబంలో గొడవలకు కారణం వినయ్ అనే వ్యక్తి అని ఆరోపించారు. మూడ్రోజుల కిందట పోలీస్ సపోర్ట్ అడిగినప్పుడు వారు తనకు మద్దతు తెలపలేదని, తాను డయల్ 100కి ఎందుకు ఫోన్ చేశాను అనే వివరాలు మీడియా మిత్రులు తెలుసుకోవాలని కోరారు. ఇంట్లో పది బండ్లు ఉన్నా అంబులెన్స్‌లో హాస్పిటల్‌కి వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంట్లో సీసీ కెమెరాల రికార్డును కిరణ్, విజయ్ దొంగిలించారని, ఆ రికార్డులను చూస్తే మీకు అర్థమవుతుందన్నారు. శాంతియుతంగా సమస్యను పరిష్కారం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని మనోజ్ మీడియాకు తెలిపారు.

విష్ణు ప్రధాన అనుచరుని అరెస్ట్

మంచు మనోజ్‌పై దాడి కేసులో విష్ణు ప్రధాన అనుచరుడు కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తనపై దాడి చేశారని మనోజ్ చేసిన ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టిన పహాడీషరీఫ్ పోలీసులు బుధవారం కిరణ్‌ను అరెస్టు చేశారు. మరో నిందితుడు వినయ్‌రెడ్డి కోసం గాలిస్తున్నారు. జల్‌పల్లిలో తనపై దాడి చేయడమే కాకుండా సీసీటీవీ పుటేజ్‌ను మాయం చేశారని మనోజ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

మోహన్‌బాబు, విష్ణులకు ఊరట
పోలీసుల ముందు హాజరయ్యేందుకు 24వరకు మినహాయింపు

కుటుంబ వివాదంలో నటుడు మంచు మోహన్‌బాబు, ఆయన కుమారుడు విష్ణులకు పోలీసులు ఇచ్చిన విచారణ నోటీసుల అమలును ఈనెల 24 వరకు హైకోర్టు నిలిపివేసింది. నోటీసుల ఆధారంగా విచారణకు హాజరు కానవసరం లేదని చెప్పింది. పహాడీషరీఫ్ పోలీసులకు మంచు మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైంది. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని మోహన్‌బాబు, విష్ణులకు నోటీసులు జారీ అయ్యాయి. వీటిని రద్దు చేయాలంటూ లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి విచారణ జరిపి పోలీసుల విచారణపై స్టే విధించారు. కుటుంబంలో నెలకొన్న వివాదాన్ని వారే పరిష్కరించుకునేందుకు గడువు ఇవ్వాలని పోలీసులకు సూచన చేసింది. కుటుంబ వ్యవహారాల్లో మీడియా, పోలీసులు అత్యుత్సాహం పనికిరాదని వ్యాఖ్యానించింది.

తెలంగాణ ప్రభుత్వం
మున్సిపల్ కౌన్సిల్ నర్సాపూర్ వారి కార్యాలయం
మెదక్ జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.లు: ఇ1/ఎంసిఎన్/టి.నెం.56/2024-25 తేది: 11.12.2024
పనుల మొత్తం సంఖ్య: 1 పని, బిడ్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం: 12.12.2024న /ఉ.11.30గం.లకు. బిడ్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 18.12.2024న సా.5.00గం.ల వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ మరియు ఫ్యాక్స్ నెం.9963430404, municipalitynarsapur@gmail.com
సం/- కమీషనర్,
నర్సాపూర్ మున్సిపాలిటీ
DIPR R.O.No.7751-PP/CL/ADVT/1/2024-25, Dt: 11.12.2024

పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలి

మంత్రి పొంగులేటి వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ, మెస్ చార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఈ సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి ఐదు వందల మందికి ఒక ఉద్యోగి (సర్వేయర్)ని నియమించుకోవాలని సూచించారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాకపోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు వేయించాలని సూచించారు. అంతేగాక స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఏ ఒక్క దరఖాస్తును విడిచిపెట్టకుండా చిన్న చిన్న పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించా లన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్లు సమీక్షించుకోవాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియ అని ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్టు తెలిపారు.

గత ప్రభుత్వం పదేండ్లలో ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలను ఒక్కసారి కూడా పెంచలేదన్నారు. తమ ప్రభుత్వం ఏడాది లోపే 40శాతం మెస్ చార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. ఈ నిర్ణయం వల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగిందనీ, కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందించే సరుకుల క్వాలిటీ, క్వాంటిటీపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఈనెల 14న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు సభ్యులు స్థానికంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొనాలని సూచించారు.

సామాజిక సర్వే

రాష్ట్రంలో కోటి 16 లక్షల కుటుంబాలకుగానూ కోటి 12 లక్షల కుటుంబాల సామాజిక సర్వే (99.09 శాతం) పూర్తి చేసినట్టు తెలిపారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. ఈనెల 13న సామాజిక సర్వేకు తుదిగడువన్నారు. ఆ తర్వాత ప్రజాపాలన సేవా కేంద్రాలలో కూడా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో జరిగే గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో బోధించాలి

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కేటాయించే నిధులతో సరిపోదని, స్వచ్ఛంద సంస్థలు, పలు కార్యక్రమాల ద్వారా అభివృద్ధి సాధించుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ హాల్‌లో క్వాల్ కమ్ కంపెనీ, పాఠశాలల యాజమాన్యం సంయుక్తంగా 9, 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం, సైన్స్ పాఠాలను బోధించే అధ్యాపకులకు, ప్రధానోపాధ్యాయులకు బుధవారం శిక్షణా తరగతులను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ జి.మహేందర్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, ప్రిన్సిపాల్ ఎన్‌కైనర్, క్వాల్‌కామ్ సుధీర్‌కుమార్ సుంకర, ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రద్ధా ఝా, హెడ్-ప్రోగ్రామ్ క్వాలిటీ ఇంప్లిమెంటేషన్ స్పెషలిస్ట్ నేహారాణతో కలిసి సీతక్క పుస్తక ఆవిష్కరణ చేసి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు నూతన పరిజ్ఞానంతో విద్య బోధన చేస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని సూచించారు.

గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఉపాధ్యాయులకు స్వచ్ఛంద సంస్థల వారు శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం ఆశించదగ్గ విషయమని అన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ తరగతులను ములుగు మండలంలోని బండారుపల్లి, మదనపల్లి, వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామాల్లోని పాఠశాలల్లో గణితం, ఇంగ్లీష్, సైన్స్ పాఠ్య పుస్తకాలపై ఢిల్లీ అధికారులు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బానోతు రవి చందర్, డిఈఓ పాణిని, మేనేజర్ లీడర్‌షిప్, కమ్యూనిటీ ప్రోగ్రామ్ హితేష్ దశభయ, టెక్నికల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మిహిర్ పాండా,20 పాఠశాలలు చెందిన ప్రధానో పాధ్యాయులు, ఆయా పాఠ్యపుస్తకాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెంటనే తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరారు.

ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ట్రాన్స్ జెండర్‌లకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మైత్రి ట్రాన్స్ ఉమెన్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఐటీడీఏ ఏటూరునాగారం ద్వారా మంజూరైన (6) ఈఎంఆర్ఐ 108 సర్వీస్ అంబులెన్స్‌లనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	మేడిశెట్టి శ్యామల / మేడిశెట్టి భాస్కర్ / LBHYD00005180325	(రుణపత్రంలో వివరించినది/ఆస్తి పత్రంలో కవరైనది: 4-2-33/1, వెజిటెబుల్ మార్కెట్ ఏరియా, వేములవాడ, జిల్లా మరియు జెడ్‌పి కరీంనగర్, 116.5 చ. గజాలు, 608.50 చ.అ.లు కంట్రీ టైల్డ్ రూఫ్, 178.55 చ.అ.లు బెంగళూర్ టైల్డ్ రూఫ్., ఉత్తరం: ఎస్.రాజేంద్రప్రసాద్ యొక్క 4-2-33, దక్షిణం :లేన్, తూర్పు: లేన్, పడమర: 24' రోడ్ / లాంఛనప్రాయ స్వాధీనత: 06.12.2024.	17/04/2024 Rs. 30,57,529.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : డిసెంబర్ 12, 2024
ప్రదేశం : కరీంనగర్

నిజాయితీగా, అధీకృత సంతకందారు,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

JM FINANCIAL

జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెని లిమిటెడ్
కార్పొరేట్ గుర్తింపు నెంబర్: యు67190ఎంహెచ్2007పిఎల్ఎస్74287
రిజిస్టర్డ్ కార్యాలయం: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠె మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025,
సంప్రదించాల్సిన వ్యక్తి: 1) దుర్గా విజయ (ప్రసాద్ వనవర్గ-9493330003, 2) ఆర్.రోహన్ సావంత్-9584966653. 3) సిందుజా పిళ్లై-022- 62241676.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన-తుదుపరి అమ్మకం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో ("SARFAESI యాక్ట్")లోని సెక్షన్ 5 (1) (బి) ప్రకారం పిరామల్ క్యాపిటల్ అండ్‌హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు రుణం యొక్క హామీదారు కేటాయిస్తూ దీనితో పాటుగా (దిగువ పేర్కొన్న రుణాలతోకలిపి) సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించి అన్ని రకాల హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్‌తో పాటుగా కలుపుకొని JMFARC(JM) వారితో 29 మార్చి, 2023 తేదీన ("ది అస్సైన్‌మెంట్ అగ్రీమెంట్")ఒప్పందం కుదుర్చుకున్నారు (ఇమిటెడ్ పేరిని అస్సైనీ పేర్కొనాలి).JMFARC-అరుణ్-జట్స్ వారు జ్ఞప్తి సేవ్